క్లుప్తంగా

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



పాస్టర్లతో కలిసి ప్రచారం చేస్తున్న క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు వైపీ బాబు

గుత్తి: సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు వైపీ బాబు కోరారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని కోట్లపారం(9వ వార్డు) ఏరియలో బుధవారం చర్చిల పాస్టర్లు, కాలనీ వాసులు, కార్యకర్తలతో కలసి ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వై. వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు వాసు అనిల్ కాంత్,అబ్రహామయ్య, సాల్మన్ రాజ్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన నీలూరు శివశంకర్‌తో వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి

పామిడి: మండలంలోని దేవరపల్లికి చెందిన జనసేన నాయకుడు, మాజీ సర్పంచ్ కుమారుడు నీలూరు శివశంకర్ తదితరులు బుధవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీ మండల నాయకులు, నక్కా ఓబులేసు ఆధ్వర్యంలో శివశంకర్‌తో పాటు సద్దల రమేష్, వెంకటేష్ గౌడ్, నరసింహులు గుంతకల్లులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, శీనా, నారప్ప, ఆది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించండి



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి ప్రజలు తోడుగా నిలవాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని లక్ష్మంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి సాయిప్రతాప్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాగభూషణ, ఆనంద్, రాము, శివ, అరవింద్, గురు, నాగరాజు, రాజు, కుళ్లాయి, సుధాకర్, రామకృష్ణ, మునయ్య, రాజేష్, వన్నూర్, వాలి, హరి, రాఘువేంద్ర పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచాలి

పెద్దపప్పూరు: పోలింగ్ శాతం పెంచాలని సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ సూచించారు. మండలంలోని సమస్యాత్మకమైన ముచ్చుకోట, వరదాయపల్లె, దేవుని ఉప్పలపాడు, చిన్న ఎక్కలూరు, పెద్దయక్క లూరు, తురకపల్లె, పెద్దపప్పూరు, జూటూరు, తిమ్మనచెరువు, చీమలవాగు పల్లె, నరసాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎస్ఐ శరత్‌చంద్రతో కలసి ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



శంకరబండ గ్రామంలో నైరుతీరెడ్డి, నిషితా రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

గుంతకల్లు రూరల్: సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే వైవీఆర్ కూతుర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీరెడ్డి, నిషితారెడ్డి అన్నారు. ఎంపీపీ మాధవి, వైస్ ఎంపీపీ చింబిలి ప్రభావతి, నాయకులతో కలసి బుధవారం మండలంలోని శంకరబండ, కొంగనపల్లి గ్రామాల్లో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలును వివరించారు. పేదల కష్టాలను దూరం చేసి గుమ్మం వద్దకే ప్రభుత్వ పథకాలను అందజేసిన జగన్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అలాగే గుంతకల్లు ఎమ్మెల్యేగా వైవీఆర్‌ను, అనంతపురం ఎంపీగా శంకరనారాయణను

కమనీయం..కల్యాణం

తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో రాములోరి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తజనం సీతారాముల కల్యాణాన్ని కళ్లారా వీక్షించారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని రామాలయాల్లో, హనుమాన్ ఆలయాల్లో కోదండ రాముని కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల రాకతో ఆలయాల పరిసరాలు సందడిగా మారాయి. కల్యాణ ఘట్టాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులతో ఆలయాల ప్రాంగణాలన్నీ జన సంద్రాన్ని తలపించాయి. తెల్లవారుజాము నుంచి రామాలయాలు, హనుమాన్ ఆలయాల్లో స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కల్యాణోత్సవం అనంతరం ఆలయాల వద్ద అన్నదానం నిర్వహించారు.

యల్లనూరు మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఆయనకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అలాగే తాడిపత్రి పట్టణంలోని యల్లనూరు రోడ్డు సర్కిల్‌లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నజ్జలదిన్నె రాజు తదితరులు ఉన్నారు. శింగనమలలోని ఆత్మరామాలయంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

సాక్షి, నెట్‌వర్క్:



తాడిపత్రి: విజయనగర్ కాలనీ రామాలయంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు



తాడిపత్రిలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి



యల్లనూరు మండలం తిమ్మంపల్లిలో సీతారాముల కల్యాణానికి హాజరైన తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి



గుంతకల్లు కోదండరామాలయంలో ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



యల్లనూరు మండలం తిరుమలాపురంలో సీతారాముల కల్యాణోత్సవం



శింగనమలలోని సీతారాములను దర్శించుకుంటున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



శింగనమల: అలంకరణలో ఆత్మసీతారాములు



నార్పలలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



గుత్తిలో సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



బుక్కరాయసముద్రం మండలం కొట్టాలపల్లిలో సీతారాముల రథోత్సవం



గార్లదిన్నె మండలం జంబులదిన్నెలో సీతారాముల కల్యాణం



గుత్తి రూరల్: బేతాపల్లిలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



పామిడి: కల్యాణోత్సవంలో ఏడీసీసీ బ్యాంకు వైస్ చైర్‌పర్సన్ ఎం.లిఖిత, మాజీ చైర్మన్ వీరా



తాడిపత్రి పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



పెద్దవడుగూరు మండలం లక్ష్మంపల్లిలో సీతారాముల కల్యాణోత్సవం



యాడికి చింతవనం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సీతారాముల కల్యాణోత్సవ దృశ్యం

అరాచకశక్తుల నుంచి గుంతకల్లును రక్షించుకుందాం



ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన ఎంఎం.రెహమాన్, టీడీపీ, జనసేన నాయకులు, మహిళలు



27వ వార్డుకు చెందిన కరీమ్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే వైవీఆర్

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన గుంతకల్లు నియోజకవర్గంలో గుమ్మనూరు జయరామ్ లాంటి అరాచక శక్తులకు చోటులేదు. మంత్రిగా పనిచేసిన కాలంలో పేకాట, లిక్కర్ వ్యాపారం ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోపిడీ చేసిన ఆయన నుంచి గుంతకల్లును రక్షించుకుందామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి పోర్టర్స్‌లైన్‌లో జనసేన పార్టీకి చెందిన ముసస్లిం మైనార్టీ నేత ఎంఎం.రెహమాన్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 350 మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే వైవీఆర్ అసాంఘిక కార్యకలాపాలకు బ్రాండ్ అంబాసిడర్ అయిన గుమ్మనూరు జయరామ్‌కు ఓటేస్తే నియోజకవర్గంలో గల్లీకో బెల్ షాప్, వార్డుకో పేకాటక్లబ్‌లను ఏర్పాటు చేయడం తథ్యమన్నారు. సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా జగనన్న చేసిన మేలును, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్, వార్డు కౌన్సిలర్ సుమోబాషా, వార్డు పెద్దలు ఎంఎం.మహమూద్, అక్బర్‌సాబ్, ఎంఎం.బాబు, ఈద్గాకమిటీ చైర్మన్ ఎంబీ.మౌలా, మైనార్టీ నాయకులు నసీబ్ యూసుఫ్, ఆర్‌డీజీ.బాషా,మన్సూర్, ఖలీల్, మాజీ కౌన్సిలర్లు శంకర్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

రెహమాన్ ఆధ్వర్యంలో 350 మంది చేరిక

జనసేన పార్టీ మైనార్టీ నేత ఎంఎం.రెహమాన్ ఆధ్వర్యంలో పోర్టర్స్‌లైన్‌కు చెందిన టీడీపీ, జనసేన నాయకులు ఎంఎం.బాషా, తల్వార్, అక్రమ్, అబ్దుల్, సాబిర్‌అలీ, హైదర్, మస్తాన్, పాలజిలాన్, షేక్షా, మహబూబ్‌బాషా, దస్తగిరి, హాజీ, యూనస్, మైమూన్, షాకీరా, లక్ష్మి, బషీరున్నీసా, వనజ 340 తదితరులకు ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు.

కరీమ్‌ఖాన్ ఆధ్వర్యంలో 200 మంది చేరిక

పట్టణంలోని 27వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మగ్బుల్‌ఖాన్ కుమారుడు కరీంఖాన్ ఆధ్వర్యంలో ఆ వార్డుకు చెందిన నబీఖాన్, ఎండీ.అలీఖాన్, షఫీఖాన్, కరీమ్, రహంతుల్లా, దాదాఖాన్, ఆటోఇబ్రహీమ్, గౌస్, అన్వర్, యూసుఫ్, బాషా తదితరులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈద్గా మసీదు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవానీ, వీసీ మైమూన్, వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మి, మాజీ కౌన్సిలర్ రంగన్న, వార్డు నేతలు హఫీజ్‌ఖాన్, మౌలా,అక్రమ్, బాషా, కౌన్సిలర్ చాంద్‌బాషా, నూర్‌నిజామి, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

గుత్తి రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన హరి, మాజీ స్టోర్ డీలర్ శ్రీరామ్‌రెడ్డి, హనుమంతురెడ్డి యాదవ్, నాగేంద్రయాదవ్, జి.లక్ష్మిరెడ్డి, భాస్కర్, ఎస్.నరశింహులు, బి.రామాంజనేయులు, బి.ఓబయ్యతో పాటుగా 20 కుటుంబాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తాం



ఉల్లికల్లులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

శింగనమల: ఎన్నికల్లో తమను ఆశీర్వదించాలని అనంతపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శంకరనారాయణ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు కోరారు. బుధవారం మండలంలోని ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జిల్లా పైలా నరసింహయ్య, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగనన్నకు కులమత, పార్టీ బేధం లేకుండా అందరికీ మంచి చేసే గుణం ఉందని, అందుకే ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు. జగనన్న ఈఐదేళ్లలో అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రజలకు ఇటువంటి పాలన కావాలంటే జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. చంద్రబాబు రోజుకో తప్పుడు హామీలు ప్రకటిస్తున్నారని, ప్రజలు నమమ్మొద్దన్నారు. అధికారంలోకి రావడానికీ ఎన్ని అబద్ధాలైన చెప్పుతారన్నారు. ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి గ్రామాల్లోకి వచ్చిన వెంటనే వైఎస్సార్ సీపీ నాయకులు, మహిళలు వారికి ఘన స్వాగతం పలికారు. ఉల్లికల్లు గ్రామంలో పాలకుల జయరాం, వారి కుటుంబం వైఎస్సార్‌సీపీలోకి చేరింది. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ, పరంధామ రెడ్డి, కోనారెడ్డి, వెంకటనారాయణ, నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మినారాయణ, లింగాల రమేష్, శ్రీనివాసులు నాయక్, గోకుల్, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.



ఉల్లికంటిపల్లి గ్రామంలో వీరాంజనేయులుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

సంక్షిప్త వార్తలు

నేడు వీరాంజనేయుల పర్యటన

నార్పల: శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎం.వీరాంజనేయులు గురువారం మండలంలోని గడ్డం నాగేపల్లి, వెంకటాంపల్లి, మద్దలపల్లి, నాయనపల్లి, నడిమిదొడ్డి గ్రామాల్లో పర్యటించనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయనతో పాటు అనంతపురం ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. ఉదయం 7:30కు గడ్డంనాగేపల్లిలో ప్రచారం ప్రారంభిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

నేడు ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రచారం

పెద్దపప్పూరు: మండలంలోని చీమల వాగు పల్లి, నర్సాపురం, పెండేకల్లు, కుమ్మెత, సుంకేసుల పల్లి, అత్తిరాళ్ల దిన్నె, కొట్టాలపల్లి, కమ్మవారి పల్లి, పసులూరు, గార్లదిన్నె, బొద్దల దిన్నె, కొండాపురం, చెర్లోపల్లి, తురకపల్లి, దేవుని ఉప్పలపాడు, రెడ్డి పల్లి, చిన్న ఎక్కలూరు, పెద్ద ఎక్కలూరు గ్రామాల్లో గురువారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతి రెడ్డి పెద్దారెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం చేయనున్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

నేడు గుత్తిలో ఎమ్మెల్యే వైవీఆర్ పర్యటన

గుత్తి: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు(ఓల్డ్ సీపీఐ కాలనీ)లో గురువారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పర్యటించనున్నట్లు పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్ సులోచన తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాయంత్రం 4 గంటలకు 22వ వార్డులో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు కోరారు.

ఆర్థిక సాయం అందజేత

శింగనమల: మండలంలోని తరిమెలకు చెందిన సమ్మెట్ల రమేష్ కుమార్తె వివాహానికి జెడ్పీటీసీ కంచిరెడ్డి సుధ, కంచిరెడ్డి భాస్కరెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. నిరుపేద కుటుంబానికి సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.

జూదరుల అరెస్టు

యాడికి: పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేశామని సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని వీరారెడ్డిపల్లె సమీపంలో బుధవారం పేకాట ఆడుతున్నారనే సమాచారం రావటంతో సిబ్బందితో కలసి దాడి చేశామన్నారు. ఎనిమిది మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.10,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

వాహనాల తనిఖీ

బుక్కరాయసముద్రం: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనంతపురం – తాడిపత్రి రహదారిపై బీకేఎస్ పోలీసులు బుధవారం విస్తృతంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం, డబ్బులు తరలించినట్లు అయితే సమాచారం ఇవ్వాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసినా, గొడవలు, అల్లర్లకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పర్ ఢీ కొన్న ఘటనలో వ్యక్తికి గాయాలు

యాడికి: టిప్పర్ ఢీ కొన్న ఘటనలో వ్యక్తి చేతికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది మండలంలోని చందన గ్రామానికి చెందిన రాజేశ్వరి కుమారుడు రఘు రాయల చెరువులోని ఓ వస్త్ర దుకాణం లో విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం యజమాని ఇంటి నుంచి ద్విచక్ర వాహనంలో వస్త్రాల మూటను రఘు తీసుకుని బయలుదేరాడు. నగరూరు సర్కిల్‌లో ద్విచక్ర వాహనంలోని మూటకు టిప్పర్ తగలడంతో.. ఆ వ్యక్తి పల్టీలు కొట్టి టిప్పర్ చక్రాల కింద అరచెయ్యి పడింది. అరచేతికి తీవ్ర గాయాలవడంతో రఘును వస్త్ర దుకాణ యజమాని అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. టిప్పర్ డ్రైవర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

గుంతకల్లు: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు నియోజవర్గ రిటర్నింగ్ అధికారి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకూ నామినేషన్లు స్వీరరించనున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు మూడు వాహనాలనే అనుమతించనున్నారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితోపాటు నలుగురు మద్దతుదారులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతిస్తారు. వంద మీటర్లు దూరం నుంచి రిటర్నింగ్ కార్యాలయం వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

ఫ్యాక్షన్ గ్రామాల్లో పోలీసుల కవాతు

యల్లనూరు: ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. బుధవారం మండలంలోని తిమ్మంపల్లి, ఆరవేడు, బొప్పేపల్లి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరగాలనే ఉద్దేశంతో బీఎస్ఎఫ్ బలగాలతో కవాతు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండలంలోని కోటంక,మర్తాడు, గార్లదిన్నె, కల్లూరు, ఇల్లూరు గ్రామాల్లో ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర సాయుధ దళాలు కవాతు నిర్వహించాయి. ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంత వాతారణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

యల్లనూరు: మండలంలోని ఎస్.కొత్తపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త శంకర్ ఇంటిపై జెండా ఎగురుతున్నా అధికారుల్లో చలనం లేదు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ఆయన ఇంటిపై జెండా ఎగరడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తహసీల్దారు, ఎంపీడీఓ స్పందించి ఇంటిపై ఉన్న జెండాను తొలగించాలని వారు కోరారు.

హోరాహోరీగా రాతిదూలం లాగుడు పోటీలు

గుత్తి రూరల్/గార్లదిన్నె/పెద్దవడుగూరు: గుత్తి మండలంలోని శ్రీపురంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని గుత్తి మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సునీలాయాదవ్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహించారు. గ్రామ శివారులో జరిగిన పోటీల్లో 8 జతల వృషభాలు పాల్గొన్నాయి. గ్రామానికి చెందిన చెవుల చిన్నహనుమంతు వృషభాలు మొదటి బహుమతి రూ.10,016, ఎడవలి దేవేంద్ర వృషభాలు రూ.5,016, కోన వెంకటస్వామి వృషభాలు రూ.3,016 నగదును గెలుచుకున్నాయి. విజేతలకు నగదు బహుమతులను మల్లయ్యయాదవ్, గ్రామపెద్దలు అందించారు. అలాగే గార్లదిన్నె మండలంలోని మర్తాడులో రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. మర్తాడు గ్రామానికి చెందిన మణికంఠ ఎద్దులు మొదటి స్థానంలో నిలిచి రూ.5,000, ఇదే గ్రామానికి చెందిన తపాలా నాగార్జున ఎద్దులు రూ.3,000, ఈశ్వర్‌రెడ్డికి చెందిన ఎద్దులు రూ.2000 నగదు బహుమతి గెలుచుకున్నాయి. అదేవిధంగా పెద్దవడుగూరు మండల కేంద్రంలో గ్రామపెద్దలు రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.